**RR + PR**

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **85-L** ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

**Code No. : 85-L** **Subject : SOCIAL SCIENCE**

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / **Telugu Version**)

(ಹಳೆ ಪಠ್ಯಕ್ರಮ / **Old Syllabus**)

(ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ + ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / **Regular Repeater + Private Repeater**)

సామాన్య సూచనలు :

i) ఈ ప్రశ్న సహిత జవాబు పత్రం లక్ష్యాత్మక మరియు విషయాధారిత 56 ప్రశ్నలు కల్గియున్నది.

ii) ప్రతి లక్ష్యాత్మక ప్రశ్నకెదురుగా ఖాళీస్థలం ఇవ్వబడింది. సరైన జవాబు ఎన్నుకుని ఆ స్థలంలో పూర్తి జవాబు, దాని క్రమాక్షరాన్ని రాయండి.

iii) విషయాధారిత ప్రశ్నల కింది భాగాన అవసరమైన మేర స్థలం గలదు. మీ జవాబును ఆ స్థలంలోనే రాయండి.

iv) లక్ష్యాత్మక మరియు విషయాధారిత ప్రశ్నలకెదురుగాగల సూచనలను పాటించండి.

v) విద్యార్థులు జవాబు రాయుటకు పెన్సిల్ ఉపయోగించరాదు. అలారాస్తే మూల్యాంకనం చేయబడదు (గ్రాఫులు, చిత్రాలు మరియు మ్యాపులు తప్ప).

vi) బహుళైచ్ఛిక ప్రశ్నలు, ఖాళీలు, జతపరచు ప్రశ్నల విషయంలో, చెడపటం / దిద్ది రాయంటం / మార్కింగు వంటివి చేయరాదు, దీనివల్ల మ్యూలాంకనంనకు పరిగణించబడదు.

vii) ప్రశ్నపత్రిక చదువుకోడానికి 15 నిమిషాలు అధిక సమయం ఇవ్వబడింది.

viii) కుడివైపుగల మార్జిన్‌లో ఏమియూ రాయరాదు.

I. ఈ కింది ప్రశ్నలకు లేక అసంపూర్ణ వ్యాఖ్యానాలకు నాలుగు పర్యాయ జవాబులను ఇచ్చారు. వాటిలో సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన స్థలంలో సంపూర్ణ జవాబును క్రమాక్షరంతో రాయండి : 15 × 1 = 15

1. రైతులకు తమ భూమిపై హక్కును దృఢపరిచిన భూమిశిస్తు వ్యవస్థ

   (A) రైత్వారి పద్ధతి (B) మహల్వారి పద్ధతి

   (C) జమిందారీ పద్ధతి (D) ఖాయం కౌలుదారి పద్ధతి

2. రాజ్యాంగ ముసాయిదా సమితికి అధ్యక్షులైనవారు

   (A) డా॥ బాబు రాజేంద్ర ప్రసాద్ (B) డా॥ బి.ఆర్. అంబేడ్కర్

   (C) సర్దార్ వల్లభాయి పటేల్ (D) సరోజిని నాయ్డు

3. పోర్చుగీసులనుండి గోవా విమోచనము పొందిన సంవత్సరం

   (A) 1954 (B) 1963

   (C) 1961 (D) 1971

4. 1966 లో చైనాలో జరిగిన సాంస్కృతిక విప్లవం యొక్క ఉద్దేశం

   (A) జపానీయులను మంచూరియానుండి బయటకు పంపించుట

   (B) మంచు వంశం పాలనము అంతంచేయుట

   (C) బౌద్ధ దేవాలయాలను నాశనం చేసి మత విశ్వాసాలున్న ప్రజలను చంపుట

   (D) ప్రజాప్రభుత్వంను స్థాపించుట

5. జర్మనీలో సర్వాధికారియైనవారు

   (A) హిట్లర్ (B) ముస్సోలిని

   (C) డిగాల్ (D) లెనిన్

6. గ్రామీణ స్త్రీల వికాసానికై అమలులోనికి తెచ్చిన కార్యక్రమం

(A) స్వయం సిద్ధ (B) జాతీయ మహిళా విమోచనం

(C) బాలికా సమృద్ధి ప్రణాళిక (D) స్త్రీ శక్తి

7. మహిళా సబలీకరణం సంవత్సరంగా చాటబడిన సంవత్సరం

(A) 2001 (B) 2005

(C) 1998 (D) 2004

8. సార్క్ సంస్థ పాలనా కార్యాలయంగల స్థలం

(A) కొలంబొ (B) ఖాఠ్మండు

(C) ఢాకా (D) ఢిల్లీ

9. కోరమండల తీరం అతి ఎక్కువ వర్ష పాత్రాన్ని పొందును ఈ ఋతువులో

(A) వేసవి కాలం (B) తిరోగమన ఋతుపవన కాలం

(C) శీతాకాలం (D) నైరుతీ ఋతుపవన కాలం

10. మాంగ్రోవ్ అడవులలో వుండు ఊడలు దిగెడి వృక్షలకు అత్యుత్తమ ఉదాహరణం

(A) శ్రీగంధం (B) తేగ

(C) మర్రి (D) మామిడి

11. పెట్రోలియంను ద్రవరూప బంగారం అనుటకు కారణం

(A) దీనిని అన్ని ఆర్థిక కార్యకలాపాల్లో ఉపయోగించుట వలన

(B) ఇది ద్రవరూపంలో వుండుటవలన

(C) ఇది ఎక్కువగా దొరకుటవలన

(D) ఇది బంగారం రంగులో వుండుటవలన

12. భారతదేశ 'రూర్'

(A) బిహార్ (B) పశ్చిమ బెంగాల్

(C) ఛోటానాగాపూర్ పీఠభూమి (D) ఝార్ఖండ్

13. భారతీయ ధాన్య సంగ్రహ కేంద్రం స్థాపించబడిన ప్రదేశం

(A) మైసూరు (B) బీదర్

(C) గుల్బర్గా (D) హాపూర్

14. పారిశ్రామిక నమూనా కేంద్రాల స్థాపన యొక్క ప్రముఖ ఉద్దేశం

(A) భారతదేశ పరిస్థితికి అనుగుణంగా యంత్ర పరికరాల నమూనాను కనిపెట్టుటకు

(B) ఆర్థిక సహాయం చేయుటకు

(C) మార్కెట్ సౌకర్యాలను కల్పించుటకు

(D) సాంకేతిక తర్ఫీదు కల్పించుటకు

15. కర్నాటకలో అంకోల ప్రసిద్ధి చెందుటకు కారణం అక్కడ

(A) మద్యపాన అంగళ్ళముందు సత్యాగ్రహం చేసారు

(B) అరణ్య సత్యాగ్రహంను చేసారు

(C) ఉప్పు సత్యాగ్రహంను చేసారు

(D) ధ్వజ సత్యాగ్రహం చేసారు

II. కింది ఖాళీలను సరైన జవాబుతో నింపండి : $5 \times 1 = 5$

16. సముద్రయానాన్ని చేపట్టిన మొదటి దేశం ......................... .

17. భారతదేశంలో అత్యధికంగా వర్షపాతం పొందు ప్రదేశం ......................... .

18. సరకులను నేరుగా సరకులలోనే మార్పిడి చేయుటను .................... అంటారు.

19. లంచగొండితనంను నిర్మూలించుటకు ప్రభుత్వం స్థాపించిన సంస్థ ..................... .

20. 2002 వ సంవత్సరంలో అమెరికాచే ఆఫ్ఘానిస్తాన్‌లో ఓడింపబడిన సంస్థ ............... .

III. 21. ***A*** పట్టికలోని అంశాలకు ***B*** పట్టికలో ఇచ్చిన జవాబులను ఎన్నుకొని జవాబు రాయుటకు ఇచ్చిన స్థలంలో క్రమాక్షరంతో రాయండి : 5 × 1 = 5

| ***A*** **పట్టిక** | ***B*** **పట్టిక** |
|---|---|
| a) ఆర్యసమాజం | i) జ్యోతిభా పులే |
| b) సత్యశోధక సమాజం | ii) 1950 |
| c) అలిఘర్ ఉద్యమం | iii) స్వామి దయానంద సరస్వతి |
| d) భారతద దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సంవత్సరం | iv) సర్ సయ్యిద్ అహమ్మద్ ఖాన్ |
| e) భారతదేశంలో రిజర్వ బ్యాంకును స్థాపించారు | v) భారత స్వాతంత్ర్య చట్టం క్రీ.శ. 1947 |
| | vi) భారత ప్రభుత్వం చట్టం క్రీ.శ. 1935 |
| | vii) డా|| ఆత్మారాం పాండురంగ |
| | viii) స్వామి వివేకానందుడు |

IV. కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబు రాయండి : 9 × 1 = 9

22. 'ఆధునిక మైసూరు నిర్మాపకుడు' అని ఎవరిని పిలుస్తారు ?

23. చెనాలో మంచు పాలనను అంతం చేసిన నాయకుడు ఎవరు ?

24. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా ఎందుకు పాల్గొనింది ?

25. 'వీటో అధికారం' అనగానేమి ?

26. అమెరికా గాంధీ అని ప్రసిద్ధిచెందినవారు ఎవరు ?

27. మానవ హక్కులు ఎందుకు కావాలి ?

28. 'సుందర్ బన్స్' కి ఆపేరు ఎలా వచ్చింది ?

29. పూడిక తీయుట లేదా డ్రెడ్జింగ్ అనగానేమి ?

30. హరిత విప్లవం అనగానేమి ?

V. కింది ప్రశ్నలకు రెండు వాక్యాలలో జవాబు రాయండి : 16 × 2 = 32

31. మద్రాసు ఒప్పందం యొక్క షరతులేవి ?

32. రణజిత్ సింగ్ ను సిక్కుల ప్రసిద్ధరాజు అని ఎందుకు పిలుస్తారు ?

33. బ్రిటీషు పాలనాకాలంలో రవాణా మరియు సంపర్కం భారతీయులలో ఐక్యతా భావాన్ని ఎట్లు పెంపొందించింది.

34. ఈసూరులో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని వివరించండి.

35. సర్దార్ పటేలు హైదరాబాద్‌పై పోలీస్ చర్యను చేపట్టేందుకు కారణమేమి ?

36. మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రతిస్పర్ధ మైత్రికూటముల పద్ధతిని వివరించండి.

37. 'ఆగ్ మార్క్'ను ఎందుకు తప్పని సరిచేశారు ?

38. ఐక్యరాజ్య సమితి ప్రముఖ అంగ సంస్థలను తెల్పండి.

39. భారతదేశం తన రాజ్యాంగంలో మానవ హక్కులను ఎలా పరిరక్షించింది ?

40. పడమటి తీరం మరియు తూర్పు తీరంల నడుమ వ్యత్యాసాలను తెల్పండి.

41. బాక్సైట్ ఖనిజం ఉపయోగాలను తెల్పండి.

42. సిమెంటు వినియోగం ఒక దేశపు అభివృద్ధిని సూచిస్తుంది. ఎలా ?

43. ఇటీవల కాలంలో అంతర్దేశీయ జలమార్గ రవాణా తన ప్రాముఖ్యాన్ని ఎందుకు కోల్పోతూవుంది ?

44. చిన్న తరహా పరిశ్రమలు ఎలా కార్యాన్ని నిర్వహిస్తాన్నాయి ?

45. మూడవ పంచవర్ష ప్రణాళిక విఫలమౌడానికి కారణలేవి ?

46. 'అలీనోద్యమం' యొక్క ప్రారంభ నాయకులేవరు ?

VI. కింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబు రాయండి : 6 × 3 = 18

47. భారత దేశంలో పోర్చుగీసువారి అధికార పతనానికి గల కారణాలేవి ?

48. 1857 వ తిరుగుబాటు విఫలమగుటకు కారణాలేవి ?

49. స్త్రీల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి ?

50. మట్టి కోతను నివారించు విధానాలను తెల్పండి.

51. మిశ్రమ వ్యవసాయం వాణిజ్య వ్యవసాయం కంటే భిన్నంగావుంది ఎట్లు ?

52. చిల్లర వర్తకుల సేవలేవి ?

VII. కింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యాలలో జవాబు రాయండి : 3 × 4 = 12

53. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో సుభాస్‌చంద్ర బోస్ పాత్రను వివరించండి.

54. భారతదేశం రష్యాతో మంచి సంబంధాలను కొనసాగిస్తుంది. వివరించండి.

55. భారతదేశ వ్యవసాయం వెనకబడటానికి కారణాలేవి ?

VIII. 56. భారతదేశ పటం గీచి ఈ కింది వాటిని గుర్తించండి : 1 + 3 = 4

a) కావేరి నది

b) భాక్రా నంగల్ పథకం

c) కాండ్లా

అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : ( ప్రశ్న సంఖ్య **56** కు బదులు)

భారతీయుల జనజీవనంపై హిమాలయ పర్వత శ్రేణుల ప్రభావమేమి ? 4